ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:25.06.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 64వ అంతర్జాతీయ షుగర్ ఆర్గనైజేషన్ - ISO మండలి సమావేశాలు ఈరోజు నుండి మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో జరుగుతాయి.
2. హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం 2 వేల 500 ఎకరాల రక్షణ శాఖకు చెందిన భూములను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.
3. నీటి సదుపాయం మహిళా సాధికారతకు బలమైన శక్తిగా ఉందని కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ అన్నారు.
4. ఐసిసి పురుషుల టి-20 ప్రపంచ కప్ క్రికెట్ లో భాగంగా కింగ్స్ టన్ లో జరిగిన మ్యాచ్ లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు 8 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ పై విజయం సాధించింది.

--------

**INDIA ISO MEETING**

64వ అంతర్జాతీయ షుగర్ ఆర్గనైజేషన్ - ISO మండలి సమావేశాలు ఈరోజు నుండి మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో జరుగుతాయి. చక్కెర, బయో-ఇంధన రంగానికి సంబంధించిన తీవ్రమైన సమస్యలపై చర్చించడానికి 30 కి పైగా దేశాల నుండి ప్రతినిధులు, పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొంటారు. భారత్ మండపంలో 'షుగర్ అండ్ బయో ఫ్యూయల్స్ - ఎమర్జింగ్ విస్టాస్' పేరుతో వర్క్ షాప్ కూడా నిర్వహిస్తున్నారు.

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ వర్క్ షాప్‌ను ప్రారంభిస్తారు. మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుగానూ, రెండవ అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారుగానూ ఉన్నందున ISO కౌన్సిల్ 2024కి భారత్ ను ISO ఛైర్మన్‌గా నామినేట్ చేశారు. ISOలో దాదాపు 85 దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

- ఎస్ ఎస్ డి

## TELANGANA - DEFENCE AND HOUSING

హైదరాబాద్ నగరంలో రోడ్ల విస్తరణ, ఇతర ప్రజోపయోగ మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం 2 వేల 500 ఎకరాల రక్షణ శాఖకు చెందిన భూములను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అర్హులైన లబ్ధిదారులకు 2 లక్షల 70 వేల ఇళ్లను మంజూరు చేయాలని కూడా కేంద్రాన్ని కోరారు. ముఖ్యమంత్రి నిన్న ఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి భూమి బదలాయింపును కోరుతూ వినతి పత్రం సమర్పించారు. రావిరాల గ్రామంలో ఇమారత్ రీసెర్చ్ సెంటర్ - ఆర్‌సీఐ కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 2 వేల 462 ఎకరాల భూమిని వినియోగించడంపై ముఖ్యమంత్రి - రక్షణ మంత్రికి వివరించారు. రక్షణ శాఖ - ప్రభుత్వ భూములను వినియోగిస్తున్నందున, హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో - రోడ్లు, ఫ్లైఓవర్లు , ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం 2 వేల 450 ఎకరాల భూమిని బదిలీ చేయాలని రేవంత్ రెడ్డి - రక్షణ మంత్రిని అభ్యర్థించారు.

- ఎస్ ఎస్ డి

### JP Nadda Launches National STOP Diarrhoea Campaign 2024

కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా నిన్న న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో జాతీయ అతిసార వ్యాధి నివారణా ప్రచార కార్యక్రమం 2024ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి అనుప్రియా పటేల్, ప్రతాపరావు జాదవ్

సమక్షంలో పిల్లలకు ORS, జింక్ మాత్రలను పంపిణీ చేశారు. రెండు నెలలపాటు జరిగే ఈ ప్రచారం జులై 1 నుంచి ప్రారంభమై ఆగస్టు 31 వరకు కొనసాగుతుంది. STOP డయేరియా క్యాంపెయిన్ లక్ష్యం పిల్లల్లో అతిసారవ్యాధిని అరికట్టి పిల్లల మరణాలను నివారించడంగా ఉంది. ఈసందర్భంగా వైద్యారోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా మాట్లాడుతూ... కేంద్రం తీసుకున్న పలు కార్యక్రమాలు డయేరియా కారణంగా బాల్య మరణాలను తగ్గించేందుకు దోహదపడ్డాయని అన్నారు. 2014లో రోటావైరస్ వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టిన మొదటి దేశం భారత్ అని ఆయన తెలిపారు. అదేవిధంగా, జాతీయ జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ అభియాన్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నెట్‌వర్క్ విస్తరణ దేశంలో డయేరియా కేసులు, శిశు మరణాల తగ్గింపుకు గణనీయంగా దోహదపడ్డాయి.

- న్యూస్ ఆన్ ఎయిర్

**జల్ శక్తి అభియాన్:**

నీటి సదుపాయం మహిళా సాధికారతకు బలమైన శక్తిగా ఉందని కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ అన్నారు. న్యూ ఢిల్లీలో నిన్న జరిగిన రెయిన్ 2024 కార్యశాలలో ప్రసంగిస్తూ, గ్రామీణ భారతదేశంలో ఇంటి బాధ్యతల కారణంగా మహిళలు నీటి కొరతతో ఎక్కువగా బాధపడుతుంటారని అన్నారు. జలశక్తి అంటే నారీ శక్తి అని పాటిల్ పేర్కొన్నారు. సవాళ్లపై మెరుగైన అవగాహన కోసం మహిళలు, స్వచ్ఛంద సంస్థలు తదితర భాగస్వాములను మంత్రిత్వశాఖతో కలిపి ముందుకు తీసుకెళ్ళాలని జల్ శక్తి అభియాన్ వర్క్ షాప్‌ను ఆయన కోరారు.

న్యూస్ ఆన్ ఎయిర్

## SPEAKER – RAHUL

నిర్మాణాత్మక ప్రతిపక్షం అనే ఆలోచనపై ప్రధానమంత్రికి నమ్మకం లేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేఖర్లతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ – స్పీకర్ పదవి విషయంలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేను కోరినట్లు చెప్పారు. సాంప్రదాయం

ప్రకారం డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షానికి కేటాయించాల్సి ఉంది.

- ఎన్ ఎస్ డి

**స్పీకర్**

లోక్ సభ స్పీకర్ గా బిజెపి ఎంపీ ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వాలని అధికార ఎన్డీయే నిర్ణయించింది. 18వ లోక్ సభ కు తమ స్పీకర్ అభ్యర్థిగా ఓంబిర్లా పేరును ప్రకటించింది. దాంతో బిర్లా ఈరోజు తన నామినేషన్ దాఖలు చేశారు. ప్రతిపక్ష ఇండీ కూటమి నుంచి కాంగ్రెస్ ఎంపీ కె. సురేశ్ కూడా నామినేషన్ దాఖలు చేశారు.

**Minerals Blocks**

కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బొగ్గుశాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే నిన్న న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాల బ్లాకుల 4వ విడత వేలాన్ని నిర్వహించారు. 4వ విడత వేలంలో కీలకమైన ఖనిజాలు కలిగిన 21 బ్లాక్‌లు ఉన్నాయి. ఆరు రాష్ట్రాలు అంటే అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, కర్ణాటక, రాజస్థాన్ , ఉత్తరప్రదేశ్ లలోని ఈ 21 బ్లాకులలో 11 తాజా బ్లాక్‌లు ఉన్నాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోగా ఆఫ్‌షోర్ మినరల్ బ్లాక్‌ల వేలం మొదటి విడతను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ బ్లాక్‌లలో గ్రాఫైట్, గ్లాకోనైట్, ఫాస్ఫోరైట్, పొటాష్, నికెల్, ఫాస్ఫేట్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ REE వంటి అనేక రకాల ఖనిజాలు ఉన్నాయని గనుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

- న్యూస్ ఆన్ ఎయిర్

ఐసిసి పురుషుల టి-20 ప్రపంచ కప్ క్రికెట్

ఐసిసి పురుషుల టి-20 ప్రపంచ కప్ క్రికెట్ లో భాగంగా సెంట్ విన్సెంట్ లోని కింగ్స్ టన్ లో జరిగిన మ యాచ్ లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు 8 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ పై విజయం

సాధించింది.  ఈ విజయంతో ఆఫ్ఘనిస్థాన్ సెమీ ఫైనల్సకు చేరుకుంది. ఇప్పటికే సెమీ ఫైనల్స్లో భారత్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా జట్లు స్థానం దక్కించుకున్నాయి. ఆఫ్ఘనిస్థాన్ మీడియం ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హగ్ ప్లేయర్ ఆఫ్ ది  మ్యాచ్ గా నిలిచారు. అంతకుముందు టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్థాన్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. బంగ్లాదేశ్ కు 20 ఓవర్లలో 116 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. వర్షం కారణంగా ఆటకు రెండు సార్లు అంతరాయం కలగగా, లక్ష్యం 19 ఓవర్లలో 114 పరుగులకు తగ్గింది.

Rajshahi-Kolkata Cross Border Train Service Set To Resume After 77 Years

భారతదేశంలోని రాజ్‌షాహి నుంచి కోల్‌కతా మీదుగా బంగ్లాదేశ్ కు సీమాంతర రైలు సర్వీస్ 77 సంవత్సరాల తర్వాత పునఃప్రారంభం కానుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా మధ్య గత శనివారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశం అనంతరం ఈ మేరకు ఒక ప్రకటన వెలువడింది. కోల్‌కతా-ఢాకా 'మైత్రీ ఎక్స్ ప్రెస్', కోల్‌కతా-ఖుల్నా 'బంధన్ ఎక్స్‌ప్రెస్', న్యూ జల్పాయిగురి-ఢాకా 'మితాలీ ఎక్స్ ప్రెస్' తర్వాత ఇది భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య 4వ అంతర్జాతీయ రైలు సర్వీసు కానుంది. ఢిల్లీలో సంయుక్త పత్రికా ప్రకటనలో ఇరువురు ప్రధానమంత్రులు ఈ విషయం చెప్పారు.

- న్యూస్ ఆన్ ఎయిర్

**INDIA ISO MEETING**

India will host the 64th International Sugar Organisation - ISO Council Meeting in New Delhi from today. Delegates from more than 30 countries and representatives of many international organisations will participate in the three day Meeting to deliberate on critical issues of sugar and bio-fuel sector. A report from our correspondent:

***[ VC - Adarsh / mail ]***

***India is starting the series of events with an industrial tour for the international delegates to one grain-based distillery at Muzaffarnagar in***

***Uttar Pradesh. This visit will showcase India's adoption of latest technology in production of biofuels and other by-products. A workshop titled 'Sugar and Biofuels - Emerging Vistas' is also being organised today at Bharat Mandapam. Union Minister of Consumer Affairs, Food and Public Distribution, Pralhad Joshi, will inaugurate the workshop.***

- ***The ISO Council had nominated India as the Chair of the organisation for 2024 as India is the world's largest consumer and second largest producer of sugar. ISO has about 85 countries as members covering almost 90 percent of sugar production in the world. It is mandated to bring major sugar producing, consuming and trading nations together to bring mutual understanding and progressive approach in dealing with issues pertaining to the sugar sector. Adarsh Kumar, Akashwani News, New Delhi.***
- **<><>ADARSH/0648**
-
-
- **TELANGANA - DEFENCE AND HOUSING**
-
- Telangana Chief Minister A Revanth Reddy has appealed to the Centre to transfer 2 thousand 500 acres of defence lands to Telangana Government for taking up the road widening and other civic infrastructure development projects in the Hyderabad city. He also urged the Centre for sanctioning 2 lakh 70 thousand houses under the Beneficiary Led Construction model. The Chief Minister called on Rajnath Singh in Delhi yesterday and submitted a memorandum for land transfer. Mr Reddy brought to the notice of the defence minister about the utilization of 2 thousand 462 acres of land, owned by the state government, for Imarat Research Centre (RCI) at Ravirala village. Since the Defence wing was using state lands, Mr Reddy requested the defence minister to transfer 2 thousand 450 acres of land for the construction of roads, flyovers and other infrastructure in Hyderabad city as well as surrounding areas. He appealed to the defence minister to accept the mutual transfer of lands of the state government and the

defence department. The Chief Minister also appealed to Union Housing and Urban Affairs Minister Manohar Lal Khattar to sanction 2 lakh 70 thousand houses to Telangana under the BLC model during this year. He explained to the union minister that the state government decided to construct 25 lakh houses for the poor in their own habitations.

- **<<>>M.S LAKSHMI/HYDERABAD/MAIL/0615**

- **DAY T-20 WC**
- In ICC Men's T20 World Cup Cricket, Afghanistan defeated Bangladesh by 8 runs by DLS method in a nail bitting match at Kingston in St Vincent. With this win, Afghanistan advanced to the semifinal as the fourth team and in the process knocked Australia out of the World Cup. Other three teams who had already booked berths in the semifinals are India, England and South Africa. Medium fast bowler Naveen-Ul-Haq of Afghanistan won the title of Player of the match for bagging 4 wickets and locking the victory of Afghanistan. Earlier, Afghanistan had won the toss and opted to bat first. It set a target of 116 runs in 20 overs for Bangladesh. The play was interrupted by rain twice and the target was reduced to 114 runs in 19 overs. India will face the defending champions England in Guyana in the semi-final on Thursday.

**NET/SM/1058 hrs**

**SPEAKER - RAHUL**

- Congress MP Rahul Gandhi today alleged that Prime Minister Narendra Modi does not believe in the idea of constructive opposition.
- Talking to reporters in the Parliament premises, Mr. Gandhi said, Union Defence Minister Rajnath Singh had spoken over phone with Congress President Mallikarjun Kharge to support the Government for the Speakers post. As per convention the deputy Speaker's post should be given to the Opposition.
- **<><><>**

- **<><><>**

-

India is hosting the 64th International Sugar Organisation,ISO Council Meeting from today in New Delhi. Delegates from more than 30 countries and representatives of many international organisations will participate in the three day Meeting to deliberate on critical issues of sugar and biofuel sector. India is starting the series of events with industrial tour of the international delegates to one grain-based distillery at Muzaffarnaga in Uttar Pradesh to showcase India's adoption of latest technology in production of biofuels and other by-products. A workshop titled 'Sugar and Biofuels - Emerging Vistas' is also being organised tomorrow at Bharat Mandapam. Minister of Consumer Affairs, Food and Public Distribution and New and Renewable Energy, Pralhad Joshi, will inaugurate the workshop.

- **<><><>**

-

Union Minister of Coal and Mines, G. Kishan Reddy along with Minister of State for Coal and Mines, Satish Chandra Dubey launched the 4th tranche of auction of critical and strategic minerals blocks at a programme in New Delhi yesterday. The auction included 21 blocks of critical mineral. Out of these, 11 are fresh blocks, spread over six States, Arunachal Pradesh, Chhattisgarh, Jharkhand, Karnataka, Rajasthan and Uttar Pradesh. Addressing the programme, Mr. Reddy informed that the first tranche of auction of Offshore Mineral Blocks will be launched within 100 days of the new government.

- **<><><>**

-

In ICC Men's T20 World Cup Cricket, chasing the target of 116 runs set by Afghanistan, Bangladesh were 81 for 7 in 11.4 overs, at Kingston in St Vincent when reports last came in. Earlier, opting to bat first, Afghanistan scored 115 for 5 in 20 overs. The fourth semifinalist of the tournament will be determined by the result of today's match. India will face the defending champions England in Guyana in the semi-final on Thursday. South Africa have already secured a spot in the semi-finals.